VISALAANDHRA Phone 6376 ఉదయం * Regd. No. H. 205

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 114 | విజయవాడ 3-8-1967 గురువారం [6 పేజీలు 12 పై.

మధ్యప్రదేశ్‌లో ధరలు తగ్గుముఖం

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మంత్రివర్గం పడిపోయి కాంగ్రెసేతర మంత్రివర్గం రాగానే ధరలు తగ్గుముఖం పట్టాయి. గోధుమ క్వింటాల్ ధర ఇదివరకు రు. 160 ఉండే గతవారం రు. 130 కి తగ్గింది ... రు. 115 కు పడిపోయింది ... 116 నుండి 105 రు: ... 15 శాతం నుండి 25 శాతం ధరలు తగ్గాయి.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు రు 1 కోటి 29 లక్షలకు పైగా బకాయిలు

1962-67 సంవత్సరాలమధ్య వసూలు గాక మిగిలిపోయినట్లు శాసనసభలో వెల్లడి

కృష్ణా-నదీ జలాల వివాదం

అతి త్వరలో ముఖ్య మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ ఆగస్టు 2

కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదం పరిష్కారానికి ... 'అతి త్వరలో' ... మైసూర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం జరగనున్నది.

... కేంద్ర జలవిద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

అన్ని పక్షాల సభ్యుల నుంచి ముఖ్యమంత్రిపై ప్రశ్నల వర్షం

['విశాలాంధ్ర' విలేకరి]

హైదరాబాద్, ఆగస్టు 2

1962-67 మధ్యకాలంలో రాష్ట్ర విద్యుత్ బోర్డుకు వసూలు కావలసిన బకాయిలు రు 1 కోటి 29 లక్షలు వున్నాయని ముఖ్యమంత్రి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

రైతులవద్ద ఏదాయింది బిల్లులు వసూలు చేస్తున్నారనీ, పెద్దల జోలికి ఎందుకు పోరనీ ఇదంతా 'నోరున్నవాడిదే రాజ్యం' లాగా వున్నదనీ సభ్యులు విమర్శించారు.

నోరున్నవాడిదే రాజ్యం

భారత సేవక్ సమాజ్ సేవ తీరు

బీహార్ శాసనసభలో మంత్రి విమర్శకు కాంగ్రెసువారి అభ్యంతరం

పాట్నా, ఆగస్టు 2

10 లక్షల సైన్యాన్ని దించినా వియత్నాంలో ఓటమి తథ్యం

అమెరికా ప్రభుత్వానికి హనోయ్ రక్షణ మంత్రి హెచ్చరిక

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2

10 లక్షల సైన్యాన్ని అమెరికా దించినా స్థానిక యుద్ధంలో అమెరికాను ఓడించడానికి అవసరమయిన శక్తి సామర్థ్యాలు, అనువైన పరిస్థితులు హనోయ్ ప్రభుత్వానికి ఉన్నాయని ఉత్తర వియత్నాం రక్షణ మంత్రి జనరల్ యన్‌గుయాన్ ఈ రోజు స్పష్టం చేశారు.

ఇర్రిగేషన్ ప్రాజెక్టుల బాధ్యత

పాకిస్తాన్‌తో మైత్రి వాంఛ

పత్రికా గోష్ఠిలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

నిజాం ఆస్తి విదేశాలకు తరలించబడిందా?

లోక్‌సభలో చావన్‌పై ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు

హైదరాబాద్ కొత్త నిజాం తండ్రి మరణానంతరం ఆస్తిలో ఎక్కువభాగం విదేశాలకు తరలించారన్న విషయంపై వచ్చిన ఆరోపణలు పరిశీలించడానికి తగిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

పాకిస్తాన్‌లో బొగ్గుల మరుపప్పులు

పాంటుంగ్ రాష్ట్రంలో మావోపై రైతుల తిరుగుబాటు

రాష్ట్రాల నుంచి రుణాల వసూళ్లు

కేంద్ర ఆర్థికమంత్రి వడ్డీవ్యాపారి ధోరణి

వియత్నాం సమస్య

నదీజలాల వివాదం

ఎటువంటి ఇబ్బందులు ఉండవు

రాజభరణాలు

మద్రాసు పునర్వ్యవస్థ

ముఖ్యమంత్రిపై ఎన్నికల పిటిషన్ కొనసాగింపు

జూలైలో ధిల్లీవే రు 24 కోట్లు విదేశీ

విశాలాంధ్ర

ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక

— మేనేజరు



విశాలాంధ్ర

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగమనం స్తంభించడానికి కారణం ఏమిటి? ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి?

మధ్యప్రదేశ్ కాంగ్రెసేతర ప్రభుత్వ కనీస కార్యక్రమం

దేశంలో కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి తిరుగులేని మరో దెబ్బ కొట్టి, కాంగ్రెస్‌ను నిస్సంశయంగా దేశంలో మైనారిటీ స్థానానికి నెట్టిన మధ్యప్రదేశ్ కాంగ్రెసేతర ప్రభుత్వం 25 అంశాలుగల ఒక కనీస కార్యక్రమాన్ని ప్రకటించింది

ఇతర కాంగ్రెసేతర ప్రభుత్వాలవలెనే ఒక కనీస కార్యక్రమంతో సంయుక్త విధాయక్ దళ్ కూడా ముందుకురావడం హర్షించదగిన విషయం.

తన కనీస కార్యక్రమంలో తొలి అంశంగా భూమి శిస్తును రద్దు చేయడానికి సంయుక్త విధాయక్‌దళ్ నిశ్చయించడం ముదావహం, మధ్యప్రదేశ్‌లోని 3 కోట్ల 24 లక్షల మంది ప్రజలలో మూడింట ఒక వంతుగా ఉన్న ఆదివాసులకు, హరిజనులకు ప్రభుత్వ భూములను పంచడానికి కూడా నూతన ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించింది రాష్ట్రంలో ఎంతో వెనుకబడి ఉన్న ఈ వర్గాల ప్రజల జీవితాలలో ఈ భూమి పంపక కార్యక్రమం అమలు జరిగితే అది పెద్ద మార్పుతీసుకొని రాగలదనడం నిస్సందేహం. భూమి లేని పేద రైతాంగానికి కూడా భూములు లభింపజేస్తామని నూతన ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు.

బీహారు కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కరువు ప్రాంతాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించడానికే కేంద్రంతో పోరాడవలసి వచ్చింది ఇప్పుడు మధ్యప్రదేశ్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఆహారకొరత, వర్షాభావ పరిస్థితుల వలన క్లిష్ట దశలో ఉన్న ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని నిర్ణయించడం ఆ ప్రాంతాల ప్రజలను వెన్వెంటనే ఆదుకోవడానికి వీలవుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వ హయాములో జరిగిన ఆందోళనల సందర్భంలో పోలీసు కాల్పులపైన, లాఠీచార్జీలపైన, పోలీసు దౌర్జన్యాలపైన విచారణ జరుపుతామనీ, పౌరహక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేస్తామనీ, కేసులను ఎత్తివేస్తామనీ కూడా నూతన ప్రభుత్వం ప్రకటించింది రాష్ట్రి కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తామని కూడా ప్రకటించింది.

అనవసర వ్యయానికి, జాప్యానికి కారణమవుతున్న ఎగువ సభను రద్దుచేయాలని అనేక రాష్ట్రాలలో ఆందోళన జరుగుతోంది ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో ఎగువసభనుఏర్పరచాలంటూ కొంత కాలం క్రితం వచ్చిన ప్రతిపాదనను సంయుక్త విధాయక్‌దళ్ నిరాకరించడం ద్వారా మరో సముచితమైన నిర్ణయాన్ని చేసింది.

ధరలను అదుపులో పెట్టడం, పాలనాయంత్రంలో దుర్వ్యయాన్ని అరికట్టడం, అవినీతి నిర్మూలన విషయాలలో సముచితమైన చర్యలు తీసుకుంటామని విధాయక్‌దళ్ తెలియజేసింది.

సంయుక్త విధాయక్‌దళ్ ప్రకటించిన ఈ కనీస కార్యక్రమంలో అంశాలన్నీ ప్రజానుకూలమైనవే ననటంలో సందేహం లేదు

అయితే ఈ కార్యక్రమాన్ని అమలు జేయటంలో ఎంతవరకు కృతకృత్యం కాగలుగుతుంది? ప్రజల సహకారాన్ని తీసుకోగల్గుతుంది? అన్నదే ముఖ్యసమస్య

సంయుక్త విధాయక్‌దళ్‌లో, ఇతర కాంగ్రెసేతర మంత్రివర్గాలలోవలె వామపక్షశక్తులు బలంగా లేవు కాంగ్రెస్‌పై తిరుగుబాటు చేసిన వర్గం గాక ప్రధానపక్షంగా జనసంఘ్, స్వతంత్ర, పూర్వ రాజకుటుంబాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు

సంయుక్త విధాయక్‌దళ్ ప్రకటించిన మేరకైనా కనీస కార్యక్రమం అమలు జరగడానికి ఇందులోని అభివృద్ధినిరోధకశక్తులు అడుగడుగునా అడ్డుపడుతూనే ఉంటాయి ఈ అడ్డంకులను తొలగించుకొంటూ కొత్త మంత్రివర్గం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు జరుపవలసిన గురుతర బాధ్యత ప్రధానంగా కాంగ్రెస్ తిరుగుబాటుదారుల నాయకులపైన, ముఖ్యమంత్రిపైన ఉంది

తాము ప్రకటించిన కార్యక్రమాన్ని ఏ మేరకు అమలు జేస్తారో ఆ మేరకు ప్రజల సహకారాన్ని నూతన మంత్రివర్గం పొందగలుగుతుంది. దేశంలోని ఇతర కాంగ్రెసేతర మంత్రివర్గాలతోపాటు తానుకూడా ముందుకు నడువగల్గుతుంది

మంత్రివర్గంలోను, బైట బలంగా ఉన్న ప్యూడల్, మతవాద, మితవాద శక్తుల ప్రాబల్యాన్ని ప్రతిఘటించినప్పుడే కాంగ్రెసేతర ప్రభుత్వం ప్రకటించిన కనీస కార్యక్రమం జయప్రదం అవటం గాని మంత్రివర్గం సుస్థిరంగా ఉండడం గాని సాధ్యమవుతుంది.

నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం దేశంలో ఉద్భవించిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువ సృజించిన ఈ నూతన పరిస్థితిలో మధ్యప్రదేశ్‌లోవున్న వామపక్షశక్తులపై నేడు చారిత్రాత్మకమైన బాధ్యత వుంది ఎస్. ఎస్. పి; పి ఎస్ పి కమ్యూనిస్టుపార్టీలు శాసన సభలో నేడు స్వల్పప్రాతినిధ్యమేకల్గివున్నప్పటికీ వారు సమైక్యంగా కృషి చేయవలసిన అవసరం ఉంది

శాసనసభలో సమైక్య కృషే కాక బైట కూడా శక్తివంతమైన కార్మిక, కర్షక ప్రజా ఉద్యమాలను నిర్మించి తద్వారా రాష్ట్రంలో ప్రజాశక్తులను పురోగమింప జేయవలసిన కర్తవ్యం వామపక్షాలపైన అభ్యుదయ శక్తులన్నిటిపైనా ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగమనం స్తంభించి పోయిన లక్షణాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి ఆంధ్రకు కేంద్రం వాగ్దానం చేసిన భారీ పరిశ్రమలు ఒకటీ రాలేదు ప్రణాళిక వ్యయం బాగా తగ్గించబడింది ప్రాజెక్టుల నిర్మాణం నత్త నడకగా ఉంది పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కొరత చెప్పలేనంత ఎక్కువగా వుంది అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయి లాకౌట్లు, రిట్రెంచి మెంటు పెరిగిపోతున్నాయి వేలాది కార్మికులేగాక నిపుణులైన వందలాది ఇంజనీర్లు నిరుద్యోగవాత పడుతున్నారు

ఈ పరిస్థితులలో తాము ఇంతకంటే చేయగలిగేది ఏమీలేదని కాంగ్రెసు పాలకులు చేతులెత్తుతున్నారు, ఇది వాస్తవమా? స్తంభించిపోయిన రాష్ట్ర ఆర్థిక పురోగమనాన్ని ఈ స్థితినుండి బైట పడవేయడానికి ప్రత్యామ్నాయ మార్గం వున్నదా? సుప్రసిద్ధ మార్క్సిస్టు ఆర్థికవేత్త, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు అయిన శ్రీ మోహిత్ సేన్ ఈ సమస్యపై వ్రాస్తున్న వ్యాసావళిలో తొలి వ్యాసం దిగువ యిస్తున్నాం చదవండి!

[illegible]



శ్రీ మోహిత్ సేన్

ప్రకాశం వ్యయంలో 40% కోత

[illegible]

పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కొరత

[illegible]

కాంగ్రెస్ నాయకుల తొందర పాటు

[illegible]

ఇరిగేషన్ స్కీములపట్ల

[illegible]

అఖిలపక్ష సమస్యయిగా ఎందుకు చేయరాదు?

[illegible]

వందలాది ఇంజనీర్లకు నిరుద్యోగం

[illegible]

కేంద్రంపై వత్తిడి తేవటంలో చేతకానితనం

[illegible]

— సశేషం.

విద్యుత్ బోర్డు బకాయిలు

(1 వ పేజీ తరువాయి)

[illegible] పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ జి. శివయ్య (కమ్యూ) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అమ్ముకు 1964 లో రు. 3,38,765 [illegible] విక్రయించారనీ, అందులో 10 శాతాన్ని ఒక నెల లోపల, 30 శాతాన్ని 6 నెలల లోపు, మిగిలిన మొత్తాన్ని 12 నెలల్లో దఫాలవారీగా చెల్లించాలనీ. చివరిదఫా మొత్తం 1967 జనవరి 12 న చెల్లించాలని ఆ మిల్లులను తిరుపతిలో మాత్రమే నడపాలని షరతులు విధించారని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని 22 వార్తా పత్రికలలో, 16 పత్రికలలో పాత్రికేయులకు వర్కింగ్ జర్నలిస్టుల వేతన బోర్డు సిఫార్సు చేసిన వేతనాలు ఇవ్వబడుతున్నాయనీ. అలా ఇవ్వని పత్రికలలో 'డైలీ న్యూస్' ఒకటని సమాచార, కార్మిక మంత్రి శ్రీ కొండలక్ష్మణ్ శ్రీ వాసిలాల (ఇండి) ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ప్రస్తుత పాత్రికేయ చట్టాన్ని అమలుపరచుటకు లేబర్ ఆఫీసర్లకు అధికారం ఇవ్వబడిందని మంత్రి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు

1964 నుండి 1967 వరకు శ్రీశైలం చీఫ్ ఇంజనీర్ ఉత్తర్వు చేసిన మొత్తం యంత్రాల విలువ రు 355.59 లక్షలు అని, ఆ ఇంజనీర్‌కు ఉత్తర్వులు చేయడానికి [illegible]

[illegible]

రాష్ట్రంలోని 403 చేతి పారిశ్రామిక సంస్థలలో 14,326 మంది కార్మికులున్నారని మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ కాల్వక్రింద కర్నూలు జిల్లాలో 0.25 లక్షల ఎకరాలకు, నెల్లూరు జిల్లాలో 1 లక్ష ఎకరాలకు నీటి సరఫరా జరుగుతున్నదని శ్రీ పూల సుబ్బయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంగా చెప్పారు.

శ్రీ చెన్నారెడ్డికి హైదరాబాద్‌లో సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 2

కేంద్ర ఉక్కు, లోహ, గనుల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిని నిన్న యిక్కడ అభినందన కమిటీ సన్మానించింది.

201 సంస్థలకు చెందిన ప్రతినిధులు, అనేకులు ప్రముఖులు హాజరైన ఈ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చారిత్రాత్మకమైన చార్మినార్ నమూనాను బహూకరించారు.

[illegible]

రోడ్డురవాణా జాతీయకరణకు డి. యం. కె. కృత నిశ్చయం

అందుకు ప్రభుత్వం కట్టుబడి వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదొరై ప్రకటన

మద్రాసు, ఆగస్టు 2

రాష్ట్ర రోడ్డు రవాణా జాతీయకరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు డి యం కె కృతనిశ్చయమై వుందనీ, ఈ విధానానికి ప్రభుత్వం కట్టుబడి వుంటుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నిన్న ఇక్కడ ప్రకటించారు

[illegible]

సిమ్మెంటు ధర పెంచడానికి ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 1

సిమ్మెంటు ధరను యింకా పెంచరాదని కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయిలో నిర్ణయం చేసింది.

[illegible]

కర్నూలు జిల్లా, కొసిగి సబ్ ఇన్‌స్పెక్టర్ దౌష్ట్యం

ఒక వ్యక్తిని గాడిదపైన కట్టి ఊరేగించిన దారుణ ఉదంతం

హైదరాబాద్, ఆగస్టు 1

కర్నూలు జిల్లాలోని 'కొసిగి' పోలీసు సబ్-ఇన్స్‌పెక్టర్ ఒక వ్యక్తిని పట్టుకొని గాడిదపైన కూర్చోబెట్టి వీధుల్లో ఊరేగించిన [illegible]

[illegible]

పోలీస్ హెడ్‌క్వార్టర్సులో మహిళ మృతి

[illegible]

కలకత్తాలో అధ్యాపకుల మౌన ప్రదర్శన

ప్రభుత్వానికి కోర్కెలపత్రం అందజేత

కలకత్తా, ఆగస్టు 2

[illegible]

"వాటంబేడు ఫీల్డు లేబర్ సహకార సొసైటీకి భూములు ఇవ్వాలి"

నెల్లూరుజిల్లా రైతుసంఘ నాయకుని డిమాండ్

వాటంబేడు, ఆగస్టు 1

నెల్లూరుజిల్లా వాటంబేడులోని మిగులు 260 ఎకరాల ఆక్రమితభూమిని ప్రభుత్వం వెంటనే స్థానిక ఫీల్డు లేబరు కోపరేటివ్ సొసైటీకి సర్వహక్కులతో కౌలుకు యివ్వాలని, నిరుపేదలైన వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని జిల్లా రైతు నాయకులు శ్రీ కె. కోదండరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆయన యిలా తెలియజేశారు.

నెల్లూరుజిల్లా వాటంబేడు గ్రామంలో హరిజన, వెనుకబడిన వ్యవసాయ కార్మికులు 200 కుటుంబాలవారు వ్యవసాయంతో జీవనం గడుపుతున్నారు. 1956వ సంవత్సరంలో ఫీల్డు లేబరు కోఆపరేటివ్ సొసైటీని స్థాపించుకొన్నారు.

వాటంబేడు గ్రామ మిరాసీదారు [illegible] గ్రామంలో దేవస్థానభూములు, సర్వే నెంబరు 8లో 380 ఎకరాలుగల భూమిని సొసైటీకి లీజుకు యిప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరగా, ధూపాస్వామికి లీజుకు యివ్వటం జరిగినది.

వ్యవసాయ కార్మికులు దీనిపై ఆందోళన చేయగా వాటంబేడులో సర్వేనం 11లో 287.22 సెంట్ల భూములను మద్రాసు మిల్కు సప్లయి యూనియన్‌వారి ఆక్రమణ నుండి తొలగించి సొసైటీకి యివ్వగలమని చెప్పినారేగాని యింతవరకు ఆ భూమి ఇవ్వలేదు.

మిల్కు సప్లయి యూనియన్ వారి కుట్రలు

1956 [illegible]

వ్యవసాయ కార్మికుల అరెస్టులు

[illegible]

కావలి ప్రాంత వ్యవసాయ కార్మికుల కోర్కెలసాధనకు ఐక్యపోరాటానికి సన్నాహం

కావలి, జూలై 31

[illegible]

ఖాన్సాహెబ్‌పేటలో

[illegible]

పంజాబ్ నేషనల్ బ్యాంకు సిబ్బంది సామూహిక నిరశనం

యజమానులకార్మిక వ్యతిరేక వైఖరికి నిరసన

[illegible]

భీమవరంలో క్లబ్బుపై పోలీసుదాడి

[illegible]

గుండాల గ్రామంలో బియ్యం బ్లాక్ మార్కెట్

కంట్రోలు ధరకు గిరిజనులకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలి

[illegible]

చక్కెర పంపకంలో దేవరకొండ తహశీల్దారు అక్రమ చర్యలు

అరికట్టాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

దేవరకొండ, జూలై 31

[illegible]

నగర పారిశుద్ధ్యానికి మున్సిపాలిటీకి డబ్బు లేదట

విజయవాడ కాంగ్రెస్ శాసనసభ్యుని వితండ వాదన

విజయవాడ, జూలై 31

[illegible]

మద్యనిషేధ చట్టం రద్దుకై గీత కార్మికులు ఆందోళన సాగించాలి

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

నల్లగొండ, ఆగస్టు 2

రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గీత కార్మికులు ఆందోళన ప్రారంభించాలని పిలుపిస్తూ నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి నేడొక ప్రకటన చేశారు.

[illegible]

మద్యనిషేధం వల్ల రు. 100 కోట్ల ఆదాయం

[illegible]

సహకార సంఘాలు

[illegible]

ప్రభుత్వ తక్షణ కర్తవ్యం

[illegible]

విజయనగరంలో స్వల్ప భూకంపన

విజయనగరం, ఆగస్టు 1

విజయనగరంలో జూలై 28న 1.30 నిముషములకు పెద్ద శబ్దంతో భూమి కంపించినది. ఈ సమయంలో యెంత నష్టం జరిగినది తెలియలేదు.

[illegible]

శ్రీ పాతూరి నాగభూషణం షష్టిపూర్తి

విజయవాడ, జూలై 31

[illegible]

వాటా ధనాన్ని స్వాహాచేసిన సిద్దిపేట సూపర్ బజార్ డైరెక్టర్లు:

ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని డిమాండ్

సిద్దిపేట, జూలై 31

[illegible]

విజయనగరంలో సాహిత్య సమావేశం

విజయనగరం, ఆగస్టు 1

[illegible]

భీమవరంలో పాలపొడి బ్లాక్ మార్కెట్

భీమవరం, ఆగస్టు 1

[illegible]

(వి. వి.)

దొంగ వర్తకుని అరెస్టు

భీమవరం, ఆగస్టు 1

[illegible]

రాజమండ్రిలో రౌడీల కొట్లాట

రాజమండ్రి, ఆగస్టు 1

[illegible]

(వి.వి.)

రేడియో

శుక్రవారం – ఆగస్టు 4
శక 1889 ★ శ్రావణ 13

విజయవాడ
357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం. తర్వాత భక్తిరంజని, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.30 మాడభూషి రామలక్ష్మీ రంగనాథం - గాత్రం; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ప్రాథమిక పాఠశాలలకు - భారత దేశ చారిత్రక వైభవము - ప్రిన్సిపల్ [illegible] ప్రసంగం; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 చిత్ర తరంగిణి 2.10 హై. రిలే; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 హై. రిలే; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ప్రకటింపబడును; 6.30 పంటసీమలు; 7.00 తె. వా: 7.15 వెలుగు బాట; 7.30 కసువ రి హామ్వెన్ సాహెబ్ - నాదస్వరం: 8.50 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 హై. రిలే; 10.00 మాడభూషి రామలక్ష్మీ రంగనాథం - గాత్రం; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)
405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా. 7.15 గాంధీ మార్గము: 7.40 విరామ సంగీతము; 7.45 శాస్త్రీయ సంగీత్: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 డి. రామలక్ష్మి - గాత్రం; 9.00 ప్రసార సమాప్తి.

11.45 విజయవాడ వలె; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 విజయవాడ వలె; 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన- చిత్రసీమ; 2.10 ఉన్నత పాఠశాలలకు - ఇంగ్లీషు పాఠము - 8 వ తరగతికి; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 లలిత సంగీతం; 5.50 ఎద్యపఠనము: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ: (హైదరాబాద్ - కడపలు మాత్రమే): 6.25 ముఖ్యప్రకటనలు: 6.30 రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగు బాట: 7.30 విజయవాడవలె: 8.50 ఈరోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 సాహిత్య కార్యక్రమము: 10.00 డి. రామలక్ష్మి - గాత్రం: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.45 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప
333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం
322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైద్రాబాద్ - (బి)
283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్: 2.10 ఉ. వా: 2.20 ప్రాదేశిక సంగీత్: 2.30 ఎమ్. జె. రావు - వీణ: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 ఎమ్. జె. రావు - వీణ: 8.45 జానపద గేయాలు; 9.00 హిందీలో కార్యక్రమం; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)
211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 ఆం. వా; 6.45 సంగీతామృతం 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 సి. కె. యెల్లప్ప - నాదస్వరం; 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ కేంద్ర గర్; 1.00 అంగ్లం; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 సంగీతం. 2.30 విరామ సంగీతం; 2.40 పాఠశాలలకు శతక వాఙ్మయము; 3.00 ప్రసార సమాప్తి.
(సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై కూడా)

సాయంత్రం: 5.30 అంగ్లం; 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ కేంద్రగర్: 6.15 విరామ సంగీతం 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వారికార్యక్రమ: కార్యక్రమ వివరణ: 6.45 సి. కె. యెల్లప్ప నాదస్వరం: 7.00 తె. వా: 7.15 గానలహరి: 7.30 గీతమాలిక: 8.00 అంగ్ల ప్రసంగం: 8.10 విరామ సంగీతం; 8.15 పురసంగీతం; 8.30 ఈ వారపు పాట: 8.45 విరామ సంగీతము: 8.50 ఈ రోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 అంగ్లం; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

కరువుభత్యం పెంపు సాధనకై రైల్వే ఉద్యోగుల ఆందోళన
గుంతకల్లు డివిజన్ రైల్వే మజ్దూర్ యూనియన్ కౌన్సిల్ తీర్మానం

గుంతకల్లు, ఆగస్టు 1

సదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ కౌన్సిలు సమావేశం గుంతకల్లులో మజ్దూర్ యూనియన్ ఆఫీసులో జూలై 23 వ తేదీన జరిగినది. ఈ సమావేశమునకు మజ్దూర్ యూనియన్ వర్కింగు కమిటీ సభ్యులు, గుంతకలు ఓపెన్‌లైను బ్రాంచి సెక్రటరి సి. నారాయణస్వామి అధ్యక్షత వహించినారు. ఈ సమావేశమునకు డివిజనులోని గుత్తి, కడప, రేణిగుంట, గుంతకల్లు హెడ్‌క్వార్టర్సు, గుంతకలు ఓపెన్‌లైను బ్రాంచీల నుంచి 33 మంది ప్రతినిధులు హాజరైనారు.

తొలుత డివిజనల్ సెక్రటరీ కె. భనోజి రావు డివిజన్‌లోని కార్యకలాపాల గురించి మైసూరులో జరిగిన యూనియన్ జనరల్ బాడీ తదనంతరము జరిగిన పీఎం మీటింగు గురించి వివరించారు. ముఖ్యంగా పెరుగుతున్న అధికధరల దృష్ట్యా రావలసిన అదనపు కరువు భత్యము రాబట్టు కొనుటకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య, అఖిల భారత రైల్వే సనివారల సమాఖ్య ఇచ్చిన పిలుపు నందుకొని 19-6-67న జరిపిన ఆలిండియా డిమాండ్సు దినము, కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికి అన్యాయం చేసిన గజేంద్రగడ్కర్ కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా రైల్వే, పోస్టల్ డిఫెన్సు తదితర కేంద్రప్రభుత్వ సంస్థల పనిచేయు సనివారందరు కలిసి 11-7-67న జరిపిన నిరసన దినము గురించి వివరించారు. దేశము లో తమవంటి కేంద్రప్రభుత్వోద్యోగులు, పెరుగుతున్న అధికధరలకు ప్రతికూలంగాను, పెరుగుతున్న ధరల కనుగుణ్యంగా కరువుభత్యము పెంచకుండా, ప్రభుత్వం జీతాల పెరుగుదలను, కరువు భత్యము అదనంగా ఇవ్వకుండా అధికజపలయునన్న ప్రభుత్వ ప్రయత్నాలను ఖండిస్తూ కార్మిక వర్గం ఆందోళన చేస్తున్నప్పటికీ గవర్నమెంటు మొండి వైఖరి వహించడం దృష్ట్యా తనిఖీం తీసికోవలసిన వైఖరి గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో అన్ని బ్రాంచీల ప్రతినిధులు తీవ్రంగా చర్చించిన మీదట దేశములోని 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులందరు కలిసి ఐక్యంగా ఒకరోజు సమ్మె జరపాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ఈ సమ్మెను జరిపే సందర్భంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య నాయకులతో సంప్రదించి తేదీని నిర్ణయించవలయునని అఖిల భారత రైల్వే సనివారి సమాఖ్య నాయకత్వాన్ని కోరడమైనది.

తదనంతరము డివిజన్‌లోని కార్మికుల తెను రోజులనుండి సమస్యల గురించి చర్చించి ముందు జరుగబోవు ప్లీనం సమావేశానికి ఎజెండా తయారుచేయడమైనది.

ఈ సంవత్సరం సభ్యత్వ కార్యక్రమాన్ని చురుకుగా జరుపవలయునని తమ తమ బ్రాంచీల సభ్యత్వ కోటాను నిర్ణయించుకొన్నారు.

1960 జూలై నెలలో కేంద్ర ప్రభుత్వోద్యోగులందరు కలిసి జరిపిన జనరల్ సమ్మెను గురించి అధ్యక్షులు మాట్లాడుతూ అప్పటి దేశ పరిస్థితి ప్రస్తుత పరిస్థితికి గల తేడాను గురించి వివరించి ప్రస్తుత కార్మికులలో పెరిగిన అసంతృప్తి దృష్ట్యా ఒక రోజు సమ్మె జయప్రదము అవ్వ అవకాశాలు దేశములో ఎక్కువగా ఉన్నవని వాటిని సక్రమంగా వినియోగించుకోవలసిన బాధ్యత కార్మికవర్గం అన్నిటికీ గలదని వివరిస్తూ, రాబోయే పోరాటాన్ని జయప్రదం చేయవలయునన్న కార్మికులందరివి సమైక్య పరచవలసిన అగత్యాన్ని గురించి వివరించారు.

బిట్రగుంట రైల్వే స్థలాలలో 9 వతరగతి స్థాపనకై ఆందోళన

బిట్రగుంట, జూలై 29

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ పి. వి. కె. రావు తన్మధ్య నుండి ఇలాగే సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ జనరల్ సెక్రటరీ (సికింద్రాబాద్) నుండి బిట్రగుంట బ్రాంచీలకు టెలిగ్రాము ది 21-7-67 వచ్చింది. ఆ టెలిగ్రాములలో రైల్వే జనరల్ మేనేజర్ రైల్వేబోర్డుతో మాట్లాడారని బిట్రగుంటలో రైల్వే స్కూలులో 9 వ తరగతి స్థాపనకై త్వరగా ఉత్తరువులు వస్తాయని చీఫ్ పర్సనల్ ఆఫీసరు (సి. పి. ఒ.) అనుకూలంగా ఉత్తరము వస్తుందన్నారని ఆ కారణంగా బిట్రగుంటలో సౌత్ సెంట్రల్ రైల్వేకార్మిక సంస్థల ఐక్యకార్యాచరణ కమిటీ తరఫున (మూడు యూనియన్లు) ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం 22-7-67న తేదీన ప్రారంభించనున్న నిరాహారదీక్ష వాయిదా వేయాలని టెలిగ్రాములో కోరారు.

ఆ ప్రకారం సౌత్ సెంట్రల్ రైల్వే ఐక్య కార్మిక సంస్థల ఐక్య కార్యాచరణ కమిటీ (బిట్రగుంట) ఒక నిర్ణయానికి వచ్చి తాత్కాలికంగా నిరాహారదీక్ష వాయిదావేసి 30-7-67 వ తేదీలోగా 9 వ తరగతి పెట్టుటకు ఉత్తరువు రానిచో తిరిగి 31-7-67 మూడు యూనియన్లు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియను, (2) సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్, (3) సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ (బిట్రగుంట బ్రాంచి కమిటీలు) నాయకత్వాన 9 వ తరగతి పెట్టేవరకు 31-7-67 వ తేదీ నుండి నిరాహార దీక్ష సాగించాలని (కార్యదర్శి సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి) పి. వెంకటేశ్వరరావు (ప్రెసిడెంటు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి) పై. సుందరమూర్తి (సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు) బిట్రగుంట రైల్వే స్కూలులో 9 వ తరగతి వరకు పెట్టవలసిన ప్రాముఖ్యత, అధికారులు యిచ్చిన హామీలు వక్రీరాలు వివరంగా మాట్లాడుతూ, జూలై 30 వ తేదీ లోగా 9 వ తరగతి ప్రారంభించనిచో 31-7-67 వ తేదీన నిరాహారదీక్షకు బిట్రగుంట రైల్వే కార్మికుల యూనియన్ల ఏకగ్రీవంగా నిర్ణయించాయని ఇందుకు కార్మికులు, ఐక్యంగా పోరాడాలని ప్రజలు కూడా తమ అండదండలు యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

పెడనలో హైవేస్ కార్మికుల రిట్రెంచిమెంటు

పెడన, ఆగస్టు 1

కృష్ణాజిల్లా పెడన సెక్షన్‌లో హైవేస్ కూలీలను యీ నెల 20 తేదీనుండి ఉద్యోగం నుండి తొలగించుటకు 11 మందికి నోటీసులు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. 10 సం॥ నుండి 8 సం॥ వరకు సర్వీసు వున్నవారే వీరందరును. (వి. వి.)

చింతపల్లి ఫిర్కా రైతు సంఘ కార్యకర్త అకాల మృతి
విద్యుదాఘాతం ఫలితం

చింతపల్లి, ఆగస్టు 1

విశాఖజిల్లా, చింతపల్లి తాలూకా, దారకొండ ముఠా, దారకొండ పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ తన్ని పెద్దన్నదొర జూలై 24వ తేదీన దారకొండ నుండి విశాఖపట్నం వెళ్ళుట కొరకు చింతపల్లి వచ్చి వారి నాన్నగారి ఇంటివద్ద ఆ రాత్రి ఉండి మరునాడు ఉదయం 6 గంటలకు తన్ని స్నానానికి నదికి వెళ్ళి వచ్చి తమ్ముడును, తనను తొలుత బట్టలు ఉతికి తీసుకొని తాటాకు కొబ్బరాకు లను తెచ్చుకొనే సమయం ఎలక్ట్రిక్ ప్రక్కన ఫెన్సింగ్ వద్దను వెళ్ళారు. ఎలక్ట్రిక్ సెక్షన్‌కు దగ్గరగా ఇనుప ఫెన్సింగ్ వుండుట వల్ల ఫెన్సింగ్‌లో ఎలక్ట్రిక్ పోలు కూడా కలిసి వుండుటవల్ల దానికున్న ఎర్త్ వైరు ఫెన్సింగ్‌కు తగిలి ఎర్త్ అయివున్న ఫెన్సింగ్‌ను ఏమి తగిలినందున కరెంటు షాక్ కొట్టగా ఫెన్సింగ్ పైబడి శ్రీ దొర మరణించారు. ఈ అపాయం లైనుమెన్ యూనిట్ సైజర్ల అజాగ్రత్తవల్ల జరిగిందని పంచాయతీ పెద్దలందరూ నిర్ణయించారు.

ఈయన భగతా కుటుంబంలో జన్మించి 5 వ క్లాసు వరకు చదువుకున్నారు. సామాన్య రైతు కుటుంబములో పుట్టినందు వల్ల 20 సం॥ల వరకు వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు వ్యవసాయాభివృద్ధిని బోధిస్తూ ఎక్కువ ఫలసాయం వచ్చేటట్టు వంటి విధానాన్ని, నాలుగు గ్రామాల రైతాంగమునకు చెప్పేవారు. అంతేకాక నాలుగు గ్రామాల ప్రజల కష్టసుఖాలలో కూడా చేదోడు వాదోడుగా ఉన్నందున ప్రజలకు అతని యందు అపారమైన ప్రేమాదరాలున్నాయి. అందుచే 1962 సంవత్సరంలో పంచాయతీ ప్రెసిడెంటుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. అప్పటినుంచి, ఇప్పటి వరకూ పంచాయతీ ప్రెసిడెంటుగా ఉంటూ, తన పంచాయతీ గ్రూపులో గల గ్రామాల అభివృద్ధికొరకు కృషి చేశారు. అంతేకాక చింతపల్లి ఫిర్కా రైతు సంఘ కౌన్సిలర్‌గాకూడ పనిచేస్తూవచ్చారు. వీరు చిన్న వయస్సులోనే యీ దుస్సంఘటన ప్రజలకు చేసినసేవ అపారమైనది. దారకొండముఠా ప్రజలు అకాల గోపాలమూ ఈ వార్త వినగానే బావురుమని కన్నీరు కార్చారు.

వీరికి ఇద్దరుపిల్లలు, తల్లి, తండ్రికూడా వున్నారు. వీరి మృతికి చింతపల్లి ఫిర్కా రైతుసంఘం జోహార్లు అర్పిస్తున్నది.

ఖమ్మం, జూలై 31

ఖమ్మం తాలూకా ముత్తగూడెం గ్రామ పంచాయతీలో ఏర్పడిన ఖాళీ స్థానమునకు శ్రీ పొట్లపల్లి భద్రయ్య పోటీ లేకుండా ఎన్నుకొబడినారు.

టంగుటూరు ఐ ఎల్ టి డి కార్మికుల నిరసన సమ్మె

టంగుటూరు, జూలై 31

ఆక్రమ్మాన్ని ఐ.యల్.టి.డి. కంపెనీ వర్కర్సు యూనియన్ గంగుటూరు బ్రాంచి. కార్మికుల కొత్త కమిటీ. పాత కమిటీ అధ్యక్షతన ఈనెల 19 వ తేది సాయంత్రం 4 గంటలకు కనుకర్తి మూలకొండయ్య లైబ్రరీవద్దనుండి ఊరేగింపుగా 200 మందితో బయలుదేరి కంపెనీ ముందు సమ్మెలో పాల్గొనిరి. ఆ రోజు ఉదయము మొదలుకొని సాయంత్రం వరకు వర్షము కురుస్తూ యున్నందువలన ఎక్కువ మంది పాల్గొనలేకపోయిరి.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కనుకర్తి సామేలు అధ్యక్షత వహించారు. కార్మిక నాయకులు, శ్రీ మాదాల నారాయణ స్వామి, ఐ. ఎల్. టి. డి. రావు నాయకులు శ్రీ బొజ్జలాటి లక్ష్మయ్య ఉపన్యసించారు.

మాదాల నారాయణస్వామి మాట్లాడుతూ, కార్మికులు అందరు ఐక్యముగా నిలబడి కార్మిక హక్కులను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ బొజ్జలాటి లక్ష్మయ్య మాట్లాడుతూ యీనాటి జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరిగినందు వలన తనకు పెంపుగా కరువుభత్యం, బోనసునుపెంచ వలెనని అడుగగా మేనేజిమెంటువారు వ్యతిరేకించిరనియు కార్మికులను ఒత్తిడిచేసి ఎక్కువపని చేయిస్తున్నారని, పని పెంపును బట్టి కరువు భత్యం పెంచవలెనని, కార్మికులందరు కంపెనీవారు అవలంభించు వైవిధానమును ప్రతిఘటించవలెనని డిమాండ్‌లు నెరవేర్చు కంపెనీ వారు సిద్ధపడవలెనని విజ్ఞప్తి చేసిరి.

రాజమండ్రిలో పుష్కర ప్రదర్శనకు ఏర్పాట్లు

రాజమండ్రి, జూలై 29

గోదావరి పుష్కరం ఎగ్జిబిషన్ 1967 (రిజిష్టర్డ్) వారిచే 1967 సెప్టెంబరు 8 నుండి అక్టోబరు 10 వరకు ప్రతిష్ఠాత్మకమైన యెగ్జిబిషన్ వివిధ ఆకర్షణలతో గోదావరి పుష్కర సందర్భంగా రాజమండ్రి మునిసిపల్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టారని ఎగ్జిబిషన్ కార్యదర్శి శ్రీ టి. సుబ్బారావు తెలియజేశారు. వివరాలకు కార్యదర్శి, ది గోదావరి పుష్కరం ఎగ్జిబిషన్ 1967 (రిజిష్టర్డ్) రాజమండ్రి-1కి వ్రాయాలని కోరుతున్నారు.

దీనికి సంబంధించిన పూర్తి వివరాలు పత్రికా ప్రకటన ద్వారా త్వరలో తెలియజేయ బడ్తాయి. (వి. వి.)

ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామికి వర్కర్స్ యూనియన్ వీడ్కోలు

ప్రొద్దుటూరు, జూలై 25

ఈ నెల 18 వ తేదీన ప్రొద్దుటూరు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ తరఫున మునిసిపల్ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని, మునిసిపల్ ఆఫీసునందు టీ పార్టీ ఏర్పాటు చేయబడింది. టీ పార్టీకి నూతన కమిషనర్ శ్రీ సయ్యద్ హుస్సేన్ కూడ హాజరైనారు. సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. రంగరాజు ప్రధాన అతిథులను పూలమాలలతో స్వాగతమిచ్చి, సభను ప్రారంభిస్తూ శ్రీ కృష్ణస్వామికాలంలో వర్కర్సు అనేక సమస్యలు పరిష్కరించుకోవటానికి తోడ్పడ్డారని, వారి బదిలీకి వర్కర్సు హృదయాలలో కొంత వ్యధ వ్యక్తమౌతున్నదని, అందుకోసం ఈ సభ్య ప్రజాహక్కుల సంఘ సనేది యూనియన్ పైన కొన్ని అపవాదాలు వేసింది. కాని ఈ ప్రజాహక్కుల సంఘంలో ప్రజలేరు. అంతకంటె హాస్యాస్పదం, కడపజిల్లాలో ప్రొద్దుటూరుకంటె జనాభా తక్కువగాని కడపలో మునిసిపల్ వర్కర్లు దాదాపు రెండు వందలుంటే యిక్కడ 120 మంది మాత్రమే వున్నారని క్రొత్త కమిషనర్‌గారు వర్కర్స్ యొక్క-సాదక బాధలను పరిష్కరించ గలరని ఆశిస్తున్నామన్నారు. శ్రీ బి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ నేటి సమాజంలో అట్టడుగున బిక్కుబిక్కు జీవించే కార్మికులు ఎవరంటే మునిసిపల్ కార్మికులు. అటువంటి కార్మికులు ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు నామమాత్రంగా కూడా జీవితంలో మార్పు తేవటం లేదు అయినప్పటికీ అధికారులు వర్కర్స్ పట్ల కొంత అభిమానం ప్రేమ కలిగివున్నందున వారికి కొంత స్వాంతన కలిగిస్తుంది," అని సూచించారు.

తరువాత శ్రీ కృష్ణస్వామి మాట్లాడుతూ తాను వర్కర్స్‌కు చేసిన కొద్ది మేలుకే వారంతా యింతటి కృతజ్ఞతను కనపరిచారని, తాను యెక్కడికి వెళ్ళినప్పటికీ కూడా వర్కర్స్ కోర్కెలను పరిష్కరించ టానికి తోడ్పడగలనని అన్నారు.

తరువాత జనాబ్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతమునకు కొత్తవాడను గనుక, వర్కర్స్ న్యాయమైన కోర్కెలను పరిష్కరించగలనని. వర్కర్లకోరిక ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చి ప్రభుత్వమును సిఫారసు చేయగలను" అని హామీ యిచ్చారు.

లేఖలు

భీమవరం డి.ఎన్.ఆర్. కాలేజి స్థితి: విద్యార్థుల అగచాట్లు

అయ్యా!

ఈ కాలేజీకి పోషకుడైన జగన్నాథరాజుగారి మెంబర్లు ఈ కింది సంగతులను తెలుసుకొని కాలేజీ యాజమాన్యాన్ని కాపాడి, వెనుకటి పేరు ప్రతిష్ఠలు మరల వచ్చునట్లుగా ప్రయత్నం చేయగోరుచున్నాను.

1945 లో స్థాపింపబడిన యీ కాలేజీ శ్రీ దంతులూరి నారాయణరాజు గారి కృషి ఫలితంగా విద్యాభివృద్ధికి ఎనలేని కారణాలలో ఒకటైనది. శ్రీ నారాయణరాజుగారి తదనంతరం జగన్నాథరాజు సెక్రటరీ అయినారు. అప్పటినుండి శ్రీనారాయణరాజుగారి ఆశయాలు మూలబడిపోయి మిగిలిన గ్రాంటు లతో మాజీయములతో కాలేజీ ఎన్నికలలో తనకు తోడ్పాటుగా ఉన్న లేని మేస్త్రీకి కంట్రాక్టులు ఇచ్చినారు. అక్కడనుండి చేసిన పనికి ఇక తనిఖీ ఉండదు గదా!

గదులకు బిల్డింగ్సు కూలి పోవుచున్నవి వర్షములకు పైకప్పు ఎటువంటిది వాడి పోవుచున్నది. ప్రాక్టికల్సు జరుపునపుడు వానకు తడవకుండా విద్యార్థులెలా ఉంటుందో ఆలోచించండి 'ఇక పైపులే లెక్కరింగు హాల్సు' గానూ ఇవియే పాడైపోయినవి. వర్షము కురుస్తూ ఉంటే స్టూడెంట్సు తడవకుండా ఉండుటకు కూడా వీలు విడివిపోవలసి వచ్చే. లైబ్రరీ పరిస్థితి అధ్వాన్నము. వాటిలో పుస్తకాలు నాశనమయ్యాయి. లెక్చరర్లు ప్రిన్సిపాలుతో మొర పెట్టుకొనగా "నేనేమి చేతునో మొర పెట్టుకుందురు" అని ఆయన సమాధానము.

స్టాఫ్ మెంబర్సుకు హాలు లేదు. పేద క్రమ వార్డులకై కట్టిన బిల్డింగ్సు అద్దెకు తీసి కొని అందులోని గదులు డిపార్టుమెంటల్ రూమ్సుగా ఇచ్చారు.

